జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

నిజామాబాద్ ఆదివారం 28 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 136 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు, సూర్యోదయం : 5:29 సూర్యాస్తమయం : 6:32 చంద్రోదయం: 5:20 , చంద్రాస్తమయం : 4:40 , పంచాంగం : తిథి : శుద్ధ చతుర్థి రా. 2:16 వరకు, తర్వాత పౌర్ణమి, నక్షత్రం: జ్యేష్ఠ రా. 1:08 వరకు, తర్వాత మూల, యోగం : శుభం మ. 2:18 వరకు, తర్వాత శుక్లం, కరణం : గరజి మ. 1:16 వరకు, తర్వాత వణిజ రా. 2:16 వరకు, తర్వాత భద్ర

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# వారం రోజులుగా నీళ్లు బంద్






## ఏకలవ్య పాఠశాలలో 500 మంది విద్యార్థుల అవస్థలు

**జూన్. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ( ఈఎంఆర్ఎస్) పాఠశాలలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులు ఉండగా వారికి కనీస నీటి సౌకర్యం కూడా అందక దినదిన అవసరాలు నిర్వహించుకోవడం కష్టంగా మారిందని పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తెలిపారు. పాఠశాలకు ప్రతిరోజు 2నశ్రీ లీటర్ నీటి సరఫరా జరిగేదని. అయితే గత వారం రోజులుగా అది పూర్తిగా నిలిచిపోయింది అన్నారు. ఈ సమస్యపై మిషన్ భగీరథ ఏఈ అన్వేష్ రెడ్డి కి ఫోన్ చేసిన ఫలితం లేకపోయింది డి ఈ కిఫోన్ చేసినా పలుమార్లు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గంగారం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్ ను సంప్రదించగా. సర్పంచ్ స్పందించి గత నాలుగు రోజులుగా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నప్పటికీ 5 00 విద్యార్థులకు అవసరాలకు ఏ మాత్రం సరిపోవడంలేదని గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ తెలిపారు. ఒక విద్యార్థికి 40 లీటర్లు అవసరాలు తీర్చగలదా అని సర్పంచ్ సంగీత దిలీప్ ఆశ్చర్యపోయారు ఒక విద్యార్థికి అందుతున్న నీటితో స్నానం చేయాలా మరుగుదొడ్డి అవసరాలు తీర్చుకోవాలా అని పరిస్థితి నెలకొంది అని ఆమె అన్నారు.

3

# జలకళ కోల్పోయిన ప్రాజెక్టులు



- ఎండిపోయిన ఎస్సారెస్పీ నిజాంసాగర్‌లో 6 టీఎంసీలే
- ముఖం చాటేసిన భారీ వర్షాలు
- ఎల్‌నినో ప్రభావమే కారణం
- ఆందోళనలో ఆయకట్టు రైతాంగం
- ఆకాశం వైపు రైతుల చూపు

# ‘ఇందిరమ్మ’కు -ఇసుక తిప్పలు!

ఇసుక అందక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాల్సిన ఇసుకను రవాణా చేయడానికి ట్రాక్టర్ యజమానులు అధిక ధరలకు తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం భారంగా మారింది. బిచ్కుంద మండలంలో **663** ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. ఇందులో కొన్ని ఇండ్ల నిర్మాణాలు ఇంకా పూర్తికాలేదు. పూర్తికాకపోవడానికి ఇసుకరవాణా చార్జీలు భారం కావడమే కారణమని తెలుస్తోంది. గతంలో ఇసుక రవాణాకు ట్రాక్టర్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.



# బడులా.. బట్టల షాపులా?









- ప్రైవేట్ పాఠశాలల్లో దుస్తులు, పుస్తకాల విక్రయాలు!
- కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న యాజమాన్యాలు
- మార్కెట్‌లో వెలవెలబోతున్న బుక్‌స్టాళ్లు
- గిరాకీ లేక విలవిలలాడుతున్న యజమానులు
- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు

2

# బడులా.. బట్టల షాపులా?




**ప్రైవేట్ పాఠశాలల్లో దుస్తులు, పుస్తకాల విక్రయాలు!**
**కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న యాజమాన్యాలు**
**మార్కెట్‌లో వెలవెలబోతున్న బుక్‌స్టాళ్లు**
**గిరాకీ లేక విలవిలలాడుతున్న యజమానులు**
**పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు**

**ఖలీల్‌వాడి :** జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఫక్తు వ్యాపార సంస్థలుగా మారాయి. చదువుల పేరిట సామాన్యుల నుంచి అందినకాడికి దండుకుంటున్నాయి. ఒకవైపు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, మరోవైపు దుస్తులు (యూనిఫాం), పుస్తకాలు, బ్యాగులను తమ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన క్యాంటిన్‌లోనే కొనాలని ఒత్తిడి తెస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు చేసేదేమీలేక అక్కడే కొనాల్సి వస్తున్నది. ఇలా దుస్తుల విక్రయాలతో పాఠశాలలు బట్టల షాపులను తలపిస్తున్నాయి. ఇది బడా..లేదా బట్టల షాపా అనేలా దుకాణాలు నిర్వహిస్తున్నాయి. యూనిఫాం, పుస్తకాలను బయట మార్కెట్ కన్నా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. ఈ నెల 15వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కాగా, తమ పాఠశాలల్లోని షాపుల్లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. చిత్రమేమిటంటే నర్సరీ నుంచి పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయాలని, రూ.5వేలు కట్టాలంటూ చెప్పడం గమనార్హం. పలకా బలపం పట్టుకునే వయస్సులో పెన్నుతో పేపర్‌పై రాయాలా? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే బెసిక్ నాలెడ్జి ఎలా వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పుస్తకాల కోసం 2, 3, 4, 5వ తరగ తుల వరకు రూ. 7వేలు వసూలు చేస్తుంటే, 8 నుంచి ఆపై తరగతులకు రూ.10వేల పైనే వసూలు చేస్తున్నారు. పుస్తకాలకే ఇంత ఖర్చు చేస్తే, ఇక ఫీజులు ఏ రేంజ్‌లో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.

**రూ.లక్షలో వ్యాపారం**

ఫీజులు విషయానికి వస్తే రూ. 26వేల నుంచి మొదలుకొని రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. తోక పేర్లతో స్కూళ్లను నడిపిస్తుండగా, మరికొందరు ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. వీటిపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు తనిఖీలు చేపట్టకుండా ప్రెస్‌నోట్ విడుదల చేసి చేతులు దులుపుకుంటున్నారు. అనుమతులు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకోవద్దని చెబుతూ మౌనంగా ఉంటున్నారు. కొత్తగా ప్రారంభిస్తున్న పాఠశాలలను ఎందుకు తనిఖీ చేయడంలేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల పేరిట తరగతులు నిర్వహిస్తున్నా విద్యాశాఖ మాత్రం మొద్దు నిద్రలో ఉండడం గమనార్హం.దీశీశీఎం �డ రాఱవతీఖ్‌బతీవ

**వెలవెలబోతున్న బుక్‌స్టాల్స్**

గతంలో బుక్‌స్టాల్స్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు క్యూ కట్టేవారు. కానీ ప్రైవేట్ పాఠశాలల్లోనే దుకాణాలు ఏర్పాటు చేసి యూనిఫాం, పుస్తకాలు విక్రయిస్తుండడంతో బయట బుక్‌స్టాళ్లు, బట్టల దుకాణాలు వెలవెలబోతున్నాయి. కొన్ని బుక్‌స్టాల్స్ మూతపడిన సందర్భాలూ ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యంతో బుక్‌స్టాల్స్ యజమానులకు ఉపాధి కరువైంది. దీనిపై డీఈవోను వివరణ కోరేందుకు యత్నించగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# ‘ఇందిరమ్మ’కు -ఇసుక తిప్పలు!

**అధిక ధరలకు సరఫరా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు**
**ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్న వైనం**
**భారంగా మారిన ఇండ్ల నిర్మాణం..**
**ఆందోళనలో లబ్ధిదారులు**



**బిచ్కుంద :** ఇసుక అందక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాల్సిన ఇసుకను రవాణా చేయడానికి ట్రాక్టర్ యజమానులు అధిక ధరలకు తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం భారంగా మారింది. బిచ్కుంద మండలంలో 663 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. ఇందులో కొన్ని ఇండ్ల నిర్మాణాలు ఇంకా పూర్తికాలేదు. పూర్తికాకపోవడానికి ఇసుకరవాణా చార్జీలు భారం కావడమే కారణమని తెలుస్తోంది. గతంలో ఇసుక రవాణాకు ట్రాక్టర్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి సంబంధిత శాఖల అధికారులు, ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల దూరాన్ని బట్టి ధరలను నిర్ణయించారు. అయితే అధికారులు నిర్ణయించిన ధరలకు కాకుండా ట్రాక్టర్ యజమానులు అందినకాడికి దండుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. ఇసుక రవాణా చార్జీలు అధిక మొత్తంలో వసూలు చేయడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

**ప్రశ్నిస్తే బెదిరింపులు**

అధికారులు నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరకు సరఫరా చేస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే కయ్యానికి కాలు దువ్వుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇటీవల బిచ్కుంద పట్టణానికి చెందిన ఓ లబ్ధిదారుడు మండంలోని ఓ గ్రామంలో ఇసుక రీచ్ వద్దకు ఇసుక కోసం వెళ్లాడు. అక్కడ అధికారులు నిర్ణయించిన ధరకు కాకుం డా ట్రాక్టర్ యజమానులు ఎక్కువ మొత్తంలో డిమాండ్ చేశారు. ఇదేంటని సదరు లబ్ధిదారు ప్రశ్నిస్తే దాడిచేసినట్లు సమాచారం. ఈ విషయమై లబ్ధిదారుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌తోపాటు తహసీల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఇంతజరుగుతున్నా అధికారులు తమకేమీపట్టనట్లుగా వ్యవహరిస్తుండడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక ధరలకు సరఫరా చేస్తున్న ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సై రాజుని వివరణ కోరగా.. ఘటన చోటుచేసుకున్నది వాస్తవమే అని, ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తహసీల్దార్ వేణు గోపాల్‌ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని, విచారణ చేపట్టి అధిక ధరలకు సరఫరా చేయకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నిజామాబాద్ జిల్లా అమీనాపూర్‌లో మహిళ, ఇద్దరు చిన్నారుల అదృశ్యం..

**నిజామాబాద్:** వేల్పూర్ మండలం అమీనాపూర్‌లో మహిళ సహా ఇద్దరు చిన్నారులు అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఓ మహిళ తన కుమారుడు, కుమార్తెతో కలిసి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడం సంచలనం సృష్టిస్తోంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 25న వేల్పూర్‌కు వెళ్తున్నట్లు చెప్పి ఇద్దరు పిల్లలతో సదరు మహిళ ఇంటి నుంచి వెళ్లిపోయింది. అయితే రాత్రి అయినా ఆమె ఇంటికి తిరిగి రాలేదు. మహిళ సెల్‌ఫోన్‌కు పలుమార్లు కాల్ చేసినా స్విచ్‌ఆఫ్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎంత వెతికినా ఎక్కడా ఆమె జాడ తెలియరాలేదు. దీంతో బంధువులు, పరిచయస్తుల వద్ద ఆరా తీసినా ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి వేల్పూర్ పోలీసులను బాధిత కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహిళ, చిన్నారుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. వివిధ కోణాల్లో విచారణ చేపట్టారు. వారి వివరాలు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని వేల్పూర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి. జిల్లా అధ్యక్షుడు గైని రాముడు..






**ప్రజా జ్యోతి బోధన్. జూన్ 27..** నిజాంబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. బోధన్ మండలం. పెంటకుర్దు. గ్రామంలో. జిల్లా అధ్యక్షుడు గైని రాములు అధ్యక్షతన... హె లెన్. కెల్లర్. 146 వజయంతి. నిర్వహించడం జరిగింది... వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజాంబాద్ జిల్లా చీూ=ఱ. ప్రధాన కార్యదర్శి. ఏషాల గంగాధర్. మాట్లాడుతూ. నేడు ప్రపంచవ్యాప్తంగా. హెలెన్. కెల్లర్. నిర్వహించటం జరుగుతుంది. వికలాంగుల జీవితాల్లో సంఘసంస్కర్త రచయిత. విద్యావేత్త 146వ జయంతి సందర్భంగా మహనీయురాలకు నివాళులర్పిస్తున్నాం.. ఆమె పుట్టుకతో అందురాలు చెవిటి అయినప్పటికీ. పట్టుదలతో చదివి. 1904 సంవత్సరంలో రాడి క్ల ఫ కాలేజీ ఆఫ్ హర్వా రడ్ డిగ్రీ పట్టణ పొందారు. ఆ రోజులలో ప్రపంచవ్యాప్తంగా వందలాది వ్యాసాలు. 14పుస్తకాలు. రాసి ప్రసంగాలు చేసినారు. వృద్ధులు వితంతులో వికలాంగులు తమ హక్కుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటాలు నిర్వహించి కృషి చేయాలని. వారిలాగా భయపడకుండా నిర్భయంగా జీవించి తమ కొరకు తామే కాకుండా ఇతరుల కొరకు పని చేయడం నేర్చుకోవాలని వారి స్ఫూర్తి తీసుకొని వికలాంగులు జీవించాలని అన్నారు కొత్తగా పెన్షన్లు పెట్టుకున్న వారి అందరికీ మంజూరు చేయాలని పాతవారికి పెన్షన్లు పెంచాలని వృద్ధులు వికలాంగులు వితంతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని మాటలతో కాక చేతలతో ఆచరణలో పనిని అమలు చేసి వారికి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. చింటూ. సాయినాథ్. ఈశ్వర్ పటేల్. గంగారం పటేల్. సంజీవ్ పటేల్. సలీం. ఆదినారాయణ. జయరాం. గంగారం. సోనీ. లక్ష్మి. జానా బాయ్. సావిత్రి. తదితరులు పాల్గొన్నారు.. ఇట్లు. ఏషాల గంగాధర్. వికలాంగుల హక్కుల. జాతీయ వేదిక. చీూ=ఱ. నిజాంబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి. 901058377

# జలకళ కోల్పోయిన ప్రాజెక్టులు

**ఎండిపోయిన ఎస్సారెస్పీ నిజాంసాగర్‌లో 6 టీఎంసీలే**
**ముఖం చాటేసిన భారీ వర్షాలు**
**ఎల్‌నినో ప్రభావమే కారణం**
**ఆందోళనలో ఆయకట్టు రైతాంగం**
**ఆకాశం వైపు రైతుల చూపు**

నిజాంసాగర్/మోర్తాడ్, జూన్ 26: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కీలకమైన ప్రాజెక్టులు కళ తప్పాయి. వానాకాలం ఆరంభమై నెల రోజులు సమీపిస్తున్నా జంట జలాశయాలు దాదాపు బోసిపోయాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డెడ్‌స్టోరేజీకి చేరింది. నిజాంసాగర్‌లో నీటి నిల్వ దారుణంగా పడిపోయింది. లక్షలాది ఎకరాలకు జీవధార అయిన ఈ ప్రాజెక్టుల్లో నీళ్లు లేకపోవడంతో ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందుతున్నది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినా, ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటిదాకా భారీ వర్షాలు కురియలేదు. ప్రాజెక్టుల్లోకి నీరు చేరలేదు. వరుణుడు ముఖం చాటేయడం, కొత్త నీరు రాకపోవడంతో వానాకాలం పంటల సాగు సందిగ్ధంగా మారింది.

**నిజాంసాగర్ ఆయకట్టుకు నీళ్లిచ్చేనా?**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1.35 లక్షల ఎకరాల్లో పంటల సాగు నిజాంసాగర్ ప్రాజెక్టుపైనే ఆధారపడి ఉంది. ఇందులో ప్రస్తుతం 6 టీఎంసీల మేర నీళ్లున్నాయి. అయితే, ఎల్‌నినో ప్రభావం కారణంగా సాగర్ నుంచి నీటి విడుదలపై సందేహాలు రేకెత్తున్నాయి. ఇప్పటికే వానాకాలం ఆరంభమైన తరుణంలో కొందరు రైతులు దుక్కులు దున్నుకొని నారు మడిని సిద్ధం చేసే పనిలో ఉండగా, మరికొందరు నార్లు పోశారు. అయితే, సాగర్ ఆయటకట్టు కింద వానాకాలం పంటలు గట్టెక్కాలంటే 9 టీఎంసీల నీళ్లు అవసరం. కానీ, ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్నది ఆరు టీఎంసీలే. నిజాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1405.00 అడుగుల (17.80 టీఎంసీలు)కు గాను ప్రస్తుతం 1394.78 అడుగుల (6.60 టీఎంసీల) నీరు నిల్వ ఉంది. అయితే, ఇందులోంచి ఆవిరి రూపంలో, లీకేజీల రూపంలో దాదాపు 1.50 టీఎంసీల నీరు వృథాగా పోతున్నది. దీనికి తోడు మరో అర టీఎంసీ డెడ్ స్టోరేజీగా ఉంటుంది. అంటే 2 టీఎంసీలు పోను మిగిలేది 4.80 టీఎంసీలు మాత్రమే. ఆయకట్టు పంటలు గట్టెక్కాలంటే ఇంకా 4 టీఎంసీలకు పైగా నీళ్లు అవసరం. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురియక పోతే పంటలు చేతికందడం గగనంగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు, ఆయకట్టుకు నీటి విడుదల విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది.ాఖఎవం ఉ =అజవతీం

**ఎడారిలా ఎస్సారెస్పీ..**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాలకు సాగు, తాగునీటిని అందించే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రస్తుతం పూర్తిగా బోసిపోయింది. ఉత్తర తెలంగాణ వరప్రదాయినిగా పేరొందిన ఎస్సారెస్పీ నీళ్లు లేక ఎడారిని తలపిస్తున్నది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు (80 టీఎంసీలు) కాగా, శుక్రవారం నాటికి 1064 అడుగుల (14.910 టీఎంసీలు) నీరు మాత్రమే నిల్వ ఉన్నది. మిషన్ భగీరథ, కాకతీయ కాలువకు నీటి విడుదలతో పాటు ఆవిరి రూపంలో నిత్యం 817 క్యూసెక్కుల నీరు కరిగి పోతున్నది.



వానాకాలం ఆరంభమై నెల దగ్గరకొచ్చినా ఇప్పటిదాకా వచ్చిన ఇన్‌ఫ్లో 0.06 టీఎంసీలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో లక్షలాది ఎకరాల్లో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది.

**మురిపించని వర్షాలు**

జూన్ నెల చివరికొచ్చినా చినుకు జాడ కరువైంది. మోస్తరు వానలు తప్పితే ఇప్పటివరకూ భారీ వర్షాలు కురిసిందే లేదు. అయితే, దీనికి ఎల్‌నినో ప్రభావమే కారణమని వాతావరణ శాఖ చెబుతున్నది. ఈ సారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ఆవకాశముందని, బోర్లు, చెరువులు, కుంటలు, ప్రధాన జలాశయాల కింద ముందస్తు పంటలు సాగు చేయవద్దని సూచిస్తున్నది. మరోవైపు, ఆర్మూర్ డివిజన్‌తో పాటు బాన్సువాడ నియోజకవర్గంలో పంటల సాగు జోరందుకున్నది. ఇప్పటికే మక్క, సోయా, పసుపు పంటలు వేయగా, వరి నాట్లు కూడా ప్రారంభమయ్యాయి. అయితే, బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేసినా వర్షాలు కురియకపోతే పరిస్థితి ఏమిటన్న సందేహం వెంటాడుతున్నది

